http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 13 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### నిన్న-నేడు-రేపు... ఎప్పుడూ మహిళల

# అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:సీఎం చంద్రబాబు



- ◆మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యమన్న సీఎం
- ◆డ్వాక్రా మహిళలకు రూ.65 వేల కోట్ల రుణాలు అందిస్తామని వెల్లడి
- ◆ మహిళా భద్రతకు శక్తి యాప్, 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్టు వివరణ

మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని... టీడీపీది, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారతపై ఆయన మాట్లాడుతూ, టీడీపీ ఆవిర్భావం నుంచే మహిళాభ్యున్నతికి కృషి జరిగిందని, నిన్న, నేడు, రేపు ఎల్లప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఉద్ఘాటించారు.గతంలో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని, తాను డ్వాక్రా సంఘాలను స్థాపించి వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేశామని చంద్రబాబు గుర్తు చేశారు. రానున్న సంవత్సరంలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ప్రపంచం నాగరికత వైపు పయనిస్తున్నా, నేటికీ మహిళలపై వివక్ష కొనసాగడం బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని, రాజకీయాల్లో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు.అమరావతి నేడు నిలబడి ఉందంటే అది మహిళలు చూపిన చొరవ వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని, అమరావతి కోసం భూములిచ్చిన రైతులను అవహేళన చేసిందని విమర్శించారు. ఐదేళ్లపాటు అమరావతి మహిళలు వీరవనితల్లా పోరాడారని, వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరవేసి పైశాచికానందం పొందారని ధ్వజమెత్తారు.మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ 1983లో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. 1995లో తాను ముఖ్యమంత్రి అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించానని గుర్తు చేశారు.ఆడపిల్ల పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి, 18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చామని తెలిపారు. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశామని, ప్రతిభా భారతికి స్పీకర్‌గా అవకాశం ఇచ్చి మహిళలందరినీ గౌరవించామని అన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలేనని, తమ ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నారని, 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను తాను 33 శాతానికి చేర్చానని, ఇటీవల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం

-మిగతా2లో

### మీ గత పాలనలోని చీకటి రోజులనే మళ్లీ తీసుకువచ్చారు

# చంద్రబాబుపై జగన్ విమర్శలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలపై విద్యార్థుల నిరసన
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందన్న జగన్
- నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని విమర్శలు



చంద్రబాబు గారూ పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే మీ కుట్రపై వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా 'యువత పోరు' ద్వారా గళమెత్తిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులపై పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. పలుచోట్ల పోలీసులతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి ఈ సంవత్సర కాలంగా మీ ప్రభుత్వం పెడుతున్న కష్టాలపై విద్యార్థులు నిలదీశారని వెల్లడించారు. "చంద్రబాబు గారూ... నిరుద్యోగులు, విద్యార్థులు మీకు పంపిన తొలి హెచ్చరిక ఇది. పేదరికం వల్ల పెద్ద చదువులకు ఎవ్వరూ దూరం కాకూడదన్న దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం విద్యాదీవెన ద్వారా సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, వసతి దీవెన ద్వారా హాస్టల్, మెస్ ఛార్జీలను నేరుగా వారి తల్లులు, ఆ పిల్లల ఖాతాలకే జమచేస్తూ, అమలు చేసిన ఈ పథకాలను మీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చింది. చంద్రబాబుగారూ... మీ గత పాలనలోని ఆ చీకటి రోజులనే మళ్లీ మీరు తీసుకువచ్చారు. 2024 జనవరి - మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఏప్రిల్‌లో వెరిఫై చేసి, మేలో చెల్లించాల్సి ఉంది. అక్కడ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రతి త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున ఏడాదికి రూ.2,800 కోట్లు ఇవ్వాలి. వసతి దీవెన కింద హాస్టల్ ఖర్చులకు మరో రూ.1,100 కోట్లు ఇవ్వాలి. ప్రతి ఏడాదికి ఈ రెండు పథకాలకు రూ.3,900 కోట్లు ఖర్చు చేయాలి. కానీ చంద్రబాబుగారూ, మీరిచ్చింది కేవలం రూ. 700 కోట్లు. అదికూడా ఇప్పటికీ పూర్తిగా పిల్లలందరికీ చేరలేదు. దీని అర్థం పేద విద్యార్థుల చదువులు, వారి బాధ్యత విషయంలో మీరు తప్పించుకుంటున్నట్టే కదా? ఆ పిల్లల జీవితాలన

-మిగతా2లో

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్...

# పిచ్చి కుక్క అంటూ ట్వీట్

- స్ట్రెచర్ ఉందని విర్రవీగినవాళ్లనుస్ట్రెచర్ మీదకు పంపారన్న రేవంత్ రెడ్డి
- ఇంకా ఇలాగే చేస్తే మార్చురీకి పోతారని వ్యాఖ్యలు
- ఈ పిచ్చి కుక్క అన్ని హద్దులు దాటేస్తోందంటూ కేటీఆర్ విమర్శలు



మీకు మీరే స్ట్రెచర్ ఉందనుకుంటే ఎట్లా? స్ట్రెచర్ ఉందని విర్రవీగిన వాళ్లను స్ట్రెచర్ మీదకు పంపించారు, ఇలానే చేస్తే ఆ తర్వాత మార్చురీకి పోతారు అటూ సీఎం రేవంత్ రెడ్డి విపక్ష నేత కేసీఆర్ ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ వ్యాఖ్యల వీడియోను పంచుకున్న కేటీఆర్... ఈ పిచ్చి కుక్క సభ్యతకు సంబంధించిన అన్ని హద్దులను దాటేసింది అంటూ ఘాటుగా స్పందించారు. "నేను అతడి కుటుంబ సభ్యులకు చేసే విజ్ఞప్తి ఏమిటంటే... వీలైనంత త్వరగా అతడిని పిచ్చాసుపత్రికి తీసుకెళ్లండి. ఎందుకంటే అతడి పిచ్చి బాగా ముదిరిపోయింది... చివరికి తన చుట్టూ ఉన్నవాళ్లను కూడా కరవడం ప్రారంభిస్తాడు" అంటూ ట్వీట్ చేశారు.

# తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారు: రేవంత్ రెడ్డి




- నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి
- కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న

తెలంగాణ

ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు.

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు.గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లను విప్పుతూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో సంతలో సరకులా ప్రశ్నాపత్రాలను అమ్మారని ఆరోపించారు.30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 1 లక్ష వరకు ఖర్చవుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని సూచించారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చామని, అందుకే రూ.21,650 కోట్లు కేటాయించామని చెప్పారు.

# గవర్నర్లు మారారు కానీ ప్రసంగం మారలేదు




మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి మార్చి 12 : తెలంగాణ రాష్ట్రానికి గవర్నర్లు మారరే తప్ప వారి ప్రసంగం మాత్రం మారలేదని, అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగం పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు స్పందించారు. ఈ మేరకు ఓ ఆసక్తికర పోస్టు పెట్టారు. 'గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశ లేదని, గతేడాది గవర్నర్ ప్రసంగానికి, ఈసారి గవర్నర్ ప్రసంగానికి తేడా లేదని, గవర్నర్లు మారారు తప్ప, ప్రసంగాలు మారలేదని, వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్ ని కూడా వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. వాస్తవానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావి స్తున్నరు. లగచర్ల, న్యాల్కల్, అశోక్ నగర్లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్. ఇవ్వాళ కూడా ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరిట పెద్ద ట్రాన్స్ ఫాఫర్మేషన్ చేశారని హరీష్ రావు విమర్శించారు.

# నిన్న-నేడు-రేపు... ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం చంద్రబాబు

-మొదటి పేజీ తరువాయి

లభించిందని చంద్రబాబు అన్నారు. రిజర్వేషన్లు అమలైతే చట్టసభకు 75 మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని తెలిపారు. కట్టెల పొయ్యిపై తన తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చానని, దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ. 10 వేల చొప్పున రూ. 9,689 అందించామని, స్త్రీ నిధి కింద రూ. 4,440 కోట్ల ఆర్థిక సాయం చేశామని గుర్తు చేశారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామని తెలిపారు. 2014-2019 మధ్య డ్వాక్రా మహిళలకు రూ. 8,500 కోట్లు రుణమాఫీ చేశామని, ఈ 9 నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ. 4,217 కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇచ్చామని, బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఒక లక్షా 4 వేల 578 కోట్లు, మెప్మా గ్రూపులకు రూ. 13,860 కోట్లు ఇచ్చామని చెప్పారు. వచ్చే ఏడాదికి 15 వేల కోట్ల రుణాలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా, వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులు ఉన్నారని, వారంతా రూ. 33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారని, వచ్చే ఏడాదికి రూ. 50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశామని, 4,500మంది అందులో నివాసం ఉంటున్నారని, పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 5 లక్షల 544 మందికి బాల సంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టు మిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. 63 లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా, అందులో 50 శాతంపైగా మహిళలేనని తెలిపారు. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారని, ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ. 1,543 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. లక్షా 77 వేల 523 మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నామని,



గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదని, భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేది కాదని, ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టామని తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని, అమూల్ వలే మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని చంద్రబాబు అన్నారు. మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో పెడతామని, బనానా ఫైబర్ తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారని, గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు.

ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నామని, వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారని, దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుందని, హోమ్ ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్ లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తామని, నేషనల్ అప్రన్ షిప్ స్కీమ్ కింద 25 వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారని, లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నామని అన్నారు.

చివరగా, మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## మీ గత పాలనలోని చీకటి రోజులనే మళ్లీ తీసుకువచ్చారు: చంద్రబాబుపై జగన్ విమర్శలు

-మొదటి పేజీ తరువాయి

అంధకారంలోకి నెడుతున్నట్టే కదా? చదువుకుంటున్న పిల్లలకు మీరు చేస్తున్న ద్రోహం కాదా? విద్యార్థులను ఇంతగా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు చంద్రబాబుగారూ? అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు లేదా అందాక నెలకు రూ. 3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే ప్రతి ఏటా రూ. 7,200 కోట్లు ఖర్చు చేయాలి. కాని, గత ఏడాది బడ్జెట్లో ఒక్కపైసా కేటాయింపూ లేదు. ఈ ఏడాదికి కూడా ఒక్కపైసా కేటాయించలేదు. ఈ రెండేళ్లలోనే ప్రతి నిరుద్యోగికీ రూ. 72 వేల చొప్పున బకాయి పడ్డారు. అలాగే వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తూ, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందనీయకుండా అడ్డుకోవడమే కాదు, పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదికూడా కాకముందే మిమ్మల్ని ప్రశ్నిస్తూ, నిరుద్యోగులు, ఇంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కడం ఎప్పుడైనా చూశారా చంద్రబాబుగారూ? ప్రజల పక్షాన నిలుస్తూ, విద్యార్థుల సమస్యలపై, వారికోసం చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ 'యువత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పిల్లలు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలందర్నీ అభినందిస్తున్నాను. అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థుల సహా అన్నివర్గాలకూ పార్టీ ఎప్పుడూ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా సర్వీసెస్, గ్రూప్-1 అధికారులపై రాజకీయ కక్ష సాధింపులు తగదు.

ప్రతినిధి నాయుడుపేట. : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చింది మొదలు ఆల్ ఇండియా సర్వీసెస్, గ్రూప్-1 అధికారులపై జరుగుతున్న కక్ష సాదింపు చర్యలపై వైఎస్సార్సీపీ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి బుధవారం లోక్‌సభ జీరో అవర్ సమయంలో ప్రస్తావించారు.

ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. జూన్ 2024 నుండి అనేక మంది అధికారులకి ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండా వారిని వేదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లార. ఈ విషయంలో పూర్తి స్పష్టత కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అదికారం చేపట్టాక ఆల్ ఇండియా సర్వీసెస్, గ్రూప్-1 అధికారులపై ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, ఎన్ని డిపార్ట్‌మెంటల్ విచారణలు ప్రారంభించబడ్డాయి, పరిశీలనలో ఉన్నాయి, ఎలాంటి పోస్టింగ్ లేకుండా వేచి ఉన్న అదికారుల వివరాలు స్పష్టం చేయాలని కోరారు. అధికారులపై వేధింపులను నివారించేందుకు, అనవసర ప్రతీకార చర్యలకు గురికాకుండా ఉండేందుకు ఎలాంటి చట్టపరమైన పరిరక్షణలు ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో అధికారులు బాధితులుగా మారడం శోచనీయమనీ విచారం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, పారదర్శకతను పాటించి, అధికారుల గౌరవాన్ని కాపాడాలని, అలాగే ప్రజాప్రభుత్వ వ్యవస్థలో వారి నైపుణ్యం, నాయకత్వ సామర్థ్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీపురంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట 7వ వార్షికోత్సవం.







లక్ష్మీపురం ఆంజనేయ ఆలయ కమిటీ.

**ఎటపాక, మార్చి 12,** అల్లూరి జిల్లా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి 6 వ వార్షికోత్సవం పూర్తి అవుతున్న సందర్భంగా మార్చి 12 బుధవారం అంగరంగ వైభవంగా వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఉదయం ఆంజనేయస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అంకురార్పణ, దీపారాధనలతో పూజలు నిర్వహించి , ఆలయ పూజారి జక్కుల శంకర్ ఆధ్వరంలో హనుమాన్ చాలీసా పారాయణం,రుద్ర సూక్తమ, ఫల పంచామృతలు 14 రకాల ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకం 108 కలశాలతో , తమలపాకులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలను, తదనంతరం ఆలయం కమిటీ వారిచే నిర్వహించబడిన అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవనాసి శ్రీను,గళ్ళ. సముద్రం,వాంశెట్టి. కిట్టయ్య, వాసం ధర్మయ్య, రాము,బూర. హరి,రాము(భద్రాచలం),పూనెం. దుర్గ,బుద్దుల. జానకి,బుద్దుల. నాగేష్ స్వామి ,గళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పాలెపు లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి విశ్వరూప్

**కాట్రేనికోన మార్చి 12:(:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం మండలం కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పాలెపు లక్ష్మి ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. బుధవారం పల్లం గ్రామంలోని ఎంపీపీ ఇంటికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె భర్త ధర్మరావును,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పల్లం సర్పంచ్ మాల్లాడి వీరబాబ్జి, వైకాపా నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఆర్డిఓ ఆఫీస్ ఎదుట సిపిఐ ధర్నా






### 650-2 సర్వే నంబర్ లో ప్లంబర్లకు ఇచ్చిన స్థలాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి


### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) మార్చు12 :** ధర్మవరం పట్టణం ఆర్డీవో ఆఫీస్ ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 650 - 2 సర్వే నంబర్ లో ప్లంబర్లకు ఇచ్చిన స్థలాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని సిపిఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మీడియాతో మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో సర్వేనెంబర్ 650-2 లో కొంతమంది నాయకులు దొంగ పట్టాలు తీసుకుని ప్లంబర్ కాకపోయినా అందరూ కూడా ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసుకుంటే అధికారులు మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించకపోవడంతో మీకు ఏమైనా వాటాలు అందుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున అడుగుచున్నాము అని అన్నారు. మరి ప్రభుత్వ భూమి కోట్ల రూపాయల విలువ చేసే భూమిని అన్యాక్రాంతం అవుతున్న కూడా అధికారులు ఒకపక్క మంత్రి సైలెంట్ గా ఉండడానికి ప్రజలందరూ కూడా చర్చించుకుంటున్నారు. ఇవాళ నిజమైన ప్లంబర్స్ అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కూడా ప్లంబర్స్ ను పట్టించుకునే పాపాన పోలేదు అని అధికారులపై మండిపడ్డారు. 650-2 సర్వే నెంబర్ లో అనేక అక్రమాలు జరిగినాయని ప్రధాన పత్రికల్లో వచ్చినా కూడా అధికార యంత్రాంగం చర్యలు లేకపోవడం సిగ్గుచేటు అని అదేవిధంగా ఇవాళ అధికారుల దగ్గరకు ప్రజలు వారి కష్టాలతో వస్తే అధికారులకు ముడుపులు ఇస్తే గాని పనిచేస్తామని అధికార యంత్రాంగం అంత కూడా తయారవుతుంది. ఇప్పటికైనా సరే మంత్రి సత్తి కుమార్ యాదవ్ ఇక్కడ జరుగుతున్నటువంటి భూ అక్రమాలపై స్పందించాలి లేకపోతే పెద్ద ఎత్తున భారత కమ్యూనిస్టు పార్టీ బాధితులతో పేదలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,పోలా లక్ష్మీనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు,వెంకటస్వామి,యువజన సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా,ఆదినారాయణ,మల్లి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సన్న పెద్దన్న, నాగభూషణ,మహిళా సమైక్య పట్టణ నాయకులు లలిత, లింగమ్మ, ఈరమ్మ,ఎలక్ట్రానిక్స్ ప్లంబర్స్, గోవిందు రాజు, తాజ్, సుబ్బయ్య,రామక్రిష్ణ, శ్రీరాములు, నాగరాజు, మనోహర్, బాబావలి, మసూద్, మస్తాన్, కేశవ,రామాంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ







**కాట్రేనికోన మార్చ్ 12 :** పల్లంకుర్రు పంచాయితీ పరిధిలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సాపేవారిపల్లెలో జరిగిన ప్రేరణ కార్యక్రమం పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాశి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రమేష్ నాయుడు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్ ఐ జంగా పురుషోత్తం ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థితికి ఎదిగారని, వారి కృషిని మీరందరూ ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి ఎస్ ఐ దంపతులు సమకూర్చిన 54 పరీక్ష కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చదువే నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిందని, మీరు కూడా ఎలాంటి ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని, అది మిమ్మల్ని ఉన్నత స్థితికి చేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. ఎస్. సత్యనారాయణ, ఎస్. బి. ఎన్. ఎస్. మూర్తి, ఎ. ఎస్. డి. ఎన్. వి. ఎస్. ఎస్. ప్రసాద్, గెద్దం ప్రదీప్, వి. ఉదయినీ, ఎస్. సురేష్, టి. సుబ్బారావు, బూల సాగర్, కె. శ్రీనివాసరావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్





### సాగునీటి సమస్యకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్లక్ష్యంతోనే చెక్ డ్యాములు ధ్వంసం

తొర్రూరు డివిజన్‌మార్చి 12 : సాగునీటి సమస్యలు తలెత్తి మా పొలాలు ఎండిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమవరపుకుంట తండాకు చెందిన రైతులు వాపోయారు. బుధవారం సోమ వరపు కుంట తండా రైతులు మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకొని చెక్ డ్యాములు నాణ్యత లోపంగా నిర్మించారని,ఆ చెక్ డ్యాములు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిలు ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ కృష్ణ, బానోత్ కిషోర్, బానోత్ డానియల్, బికోజి,భూరో, జ్యోతి, సరిత, శంకర్, రామ్ దాస్, రవి, లాలి, నీల, సురేష్, దేవి తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిరసన దీక్షలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 ) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెండవ రోజు కామారెడ్డి లోని మున్సిపల్ ఆఫీసు ముందు నిరసన దీక్షలు చేయడం జరిగినది ఆగస్టు ఒకటిన భారత ఉన్నత న్యాయస్థానం వర్గీకరణ ఇది న్యాయమైనదని సుప్రీంకోర్టులో తీర్పు ఇస్తూ భారత దేశంలో అన్ని రాష్ట్రాలకు ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసినారు అదే రోజు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందు మన రాష్ట్రంలో అసెంబ్లీలో తీర్మానం చేసి వర్గీకరణను అమలు చేస్తానని మాట ఇచ్చినారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా దగా కోరు ముఖ్యమంత్రి మాలలకు తొత్తుగా పనిచేస్తూ గ్రూపు 1 గ్రూపు 2 గ్రూపు 3 నియామకాలకు ఆదేశాలిస్తూ వర్గీకరణను అనిచివేసే ప్రయత్నం చేస్తున్నారని, వచ్చిన మాటను నిలబెట్టుకొని వర్గీకరణ చేసిన తర్వాతనే గ్రూప్ వన్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మీ యొక్క మంత్రివర్గంలో మాదిగలకు ఇద్దరికీ మంత్రివర్గంలో స్థానం కల్పించాలని. ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ఉప్పల్వాయి కొత్తొల్ల యాదగిరి, కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు, సరం పల్లి కామారెడ్డి జిల్లా వికలాంగుల అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, రాష్ట్ర వికలాంగుల ఉపాధ్యక్షురాలు నల్లబల్ల సుజాత, కామారెడ్డి జిల్లా నాయకులు నయీముద్దీన్, జమాల్ భాయ్, సదాశివ నగర్ మండల వికలాంగుల అధ్యక్షులు నా రెడ్డి నల్లబల్ల నాగరాజు, నాగమణి మాదిగ, రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ బాగయ్య మాదిగ, కన్నాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కర్రెల్లరాజలింగం,, రామారెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కే వి బి పురం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...!!





### అన్ని వర్గాలను పార్టీలకు అతీతంగా ఆదుకున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం...!!

### కే వి బి పురం వైసిపి కన్వీనర్ గవర్ల కృష్ణయ్య.

కెవిబిపురం మార్చ్ 12 : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండల కేంద్రం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నేతలు కార్యకర్తలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ మాజీ రాష్ట్ర హిస్టరీ అకాడమిక్ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య నేతృత్వంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి భారీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కృష్ణయ్య వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ వర్మ తదితరులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన వెనుక ఉన్న ప్రజా సంక్షేమ లక్ష్యాలను పార్టీ ప్రస్థానాన్ని వారు వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల రూపంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని, సామాజిక న్యాయాన్ని నెలకొల్పుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే విధంగా ప్రభుత్వాన్ని నడిపించాలని వారు తెలిపారు. 2011లో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపన రోజు నుంచి ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని ప్రజలకు అండగా నిలుస్తూ పోరాటం సాగించారన్నారు. రాజకీయ ఒత్తిళ్లను తట్టుకొని ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతూ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడటమే పార్టీ ప్రధాన లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పార్టీని నడిపించాలని ప్రభుత్వాన్ని నడిపించాలని తెలిపారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి భూకంప విజయాన్ని నమోదు చేస్తుందని తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి వర్గానికి ప్రార్ధన తెలుస్తూ సమగ్ర అభివృద్ధిని సాధించారన్నారు. అమ్మ ఒడి ద్వారా విద్యను ప్రోత్సహించేందుకు తల్లులకు 15000 ఆర్థిక సహాయం అందించడం ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం కోసం ఐదు లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుకు ఏడాదికి 13500 ఆర్థిక సహాయం చేయడం అదేవిధంగా చేయూత ద్వారా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల వర్గాలకు ఆర్థిక అభివృద్ధికి నేరుగా డబ్బులు జమ చేయడం వైయస్సార్ ఆసరా ద్వారా మహిళా సంఘాలకు రుణమాఫీ ద్వారా ఆర్థిక స్థలం మన వైయస్సార్ హౌసింగ్ గృహ నిర్మాణం ద్వారా లక్షల కుటుంబాలకు ఇల్లు నిర్మించడం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నాడు నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వ బడుల రూపురేఖలను జగన్మోహన్ రెడ్డి మార్చారని తెలిపారు వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా వృద్ధులకు వికలాంగులకు వితంతులకు నెలనెలా ఆర్థిక సహాయం అందించిన విధానాన్ని వారు ప్రస్తావించారు. వైయస్సార్ కాపు నేస్తం కాపు వర్గానికి ఆర్థికంగా జగన్మోహన్ రెడ్డి చేయూత ఇచ్చారని తెలిపారు. సున్నా వడ్డీ రుణాలు మహిళలకు రైతులకు చిన్న వ్యాపారస్తులకు ఆర్థిక ప్రోత్సాహం అందించినారన్నారు. వైయస్సార్ వసతి దీవెన వైయస్సార్ విద్యా దీవెన ద్వారా కళాశాల విద్యార్థులకు హాస్టల్ ఫీజు భర్తీ చేయడం విద్యార్థుల చదువు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చేయడం జరిగిందని వివరించారు. జగనన్న గోరుముద్ద ద్వారా ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పౌష్టికాహారం అందించారన్నారు అదేవిధంగా 2019 లో ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సచివాలయ వ్యవస్థను వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజకీయాల్లో చూడకుండా పార్టీలు చూడకుండా కులమతాలు చూడకుండా అన్ని వర్గాలకు జగన్మోహన్ రెడ్డి 38 సంక్షేమ పథకాలను నవరత్నాల రూపంలో అందించడం జరిగిందని సమావేశంలో వారు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు వెనుక ఈవీఎం అదేవిధంగా సూపర్ సిక్స్ ద్వారా ప్రజలను మభ్యపెట్టి అధికారంలో వచ్చినప్పటికీ ప్రజలకు చేసింది శూన్యమని వారు తెలిపారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా 160 సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం ఖాయమని వారు తెలిపారు. జమిలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం గనుక పార్టీ నేతలు కార్యకర్తలు అందరూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉమ్మడి పార్టీ వైఫల్యాలను ప్రజలకు చేరవేయాలని ఈ సందర్భంగా కృష్ణయ్య సమావేశంలో తెలిపారు. 125 సంవత్సరాల అనుభవం ఉన్న కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించుటకు గల కారణాలను సమావేశంలో తెలిపారు తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణంతో మరణించిన కుటుంబాలను ఓదార్పు యాత్ర ద్వారా పరామర్శించుటకు కాంగ్రెస్ పార్టీ అడ్డుపడడంతో ఆ పార్టీని విభేదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడానికి గల కారణాలను కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా 16 నెలలు జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టినప్పటికీ భయపడకుండా పార్టీని నడిపారని తెలిపారు పార్టీ స్థాపన ప్రారంభంలో ఒక ఎంపీ ఒక ఎమ్మెల్యే గెలవడం జరిగిందని అది కూడా ఎంపీగా విజయలక్ష్మి ఎమ్మెల్యేగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలవడం జరిగిందని తెలిపారు 2014లో 67 ఎమ్మెల్యే సీటు గెలిచినప్పటికీ ప్రతిపక్షంలో గట్టిగా పోరాటం సాగించిన విషయాన్ని అనంతరం 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచి పార్టీని నడిపిన విధానాన్ని కృష్ణయ్య వివరించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల అభాసుపాలైందని ప్రజలందరూ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మి జడ్పిటిసి మూర్తి మునెమ్మ పార్టీ సీనియర్ నేత రాయదుర్గం నందకుమార్ వైస్ ఎంపీపీ సరస్వతి పార్టీ నేత రమేష్ అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చిరంజీవి గోవర్ధన్ రెడ్డి పూడి మనీ మణికంఠ గోపి కాటముని రాజేష్ రాదయ్య జగదీష్ వెంకటేష్ హేమకుమార్ సర్పంచులు గిరిబాబు రాజేష్ మనీ ప్రవీణ్ కుమార్ ఎంపిటిసి అయ్యప్ప దయాకర్ నాయుడు హరి బాబు హరినాథ్ నాగయ్య మహేష్ ప్రకాష్ భాష జడ్పీ హైస్కూల్ చైర్మన్ చంద్రబాబు నాగేష్ బత్తయ్య చిన్నపత్తయ్య రాజా కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# నాగూరయ్య కర్మ క్రియల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి



ప్రతినిధి పెళ్లకూరు : తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం. దొడ్లవారి మెట్ట గ్రామంలో అంజలి నాగూరయ్య కర్మ క్రియల కార్యక్రమంలో, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మరియు గంజి దయ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు. అంజలి నాగూర్ అయ్య కుటుంబాన్ని కి ధైర్యం చెప్పారు.

# మొల్ల మాంబ జయంతిని విజయవంతం చేయాలి

### - కుమ్మర సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 : నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వద్ద నిర్వహించే మొల్ల మాంబ జయంతి కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి కుమ్మర్లు హాజరై విజయవంతం చేయాలని కుమ్మర్లసంఘం జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాములు, డాకూరి మోహన్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 వ శతాబ్ది కాలానికి చెందిన మొల్ల మాంబ అణగారిన వర్గాలను చిన్న చూపు చూస్తున్న ఆ రోజుల్లోనే రామాయణాన్ని సులభతరంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగులో అనువదించి కుమ్మరి కులానికి ఆణిముత్యముగా నిలిచారనీ అలాంటి మొల్ల మాంబ జయంతిని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించే కార్యక్రమానికి కుమ్మరులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఫిర్యాదు చేసినా..పట్టించుకోలేదని ఎస్పీకి ఫిర్యాదు

మదనపల్లె, మార్చి 12అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకుని ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ ఓ బాధితుడు బుధవారం అన్నమయ్య జిల్లా ఎస్పీకి ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేశాడు. మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన మాదిన భాస్కర్ కు స్థానిక దిగువ కురవంకలో ఇల్లు ఉంది. ఆ ఇంట్లో శృతి, కుమారి, మహబూబ్ బీలు బాడుగకు ఉండేవారు. అయితే వీరంతా కలసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఇటీవల ఇల్లు ఖాళీ చేయించారు. ఆ తరువాత పక్కనే ఉన్న బాడుగ ఇళ్లలో నివాసముంటూ భాస్కర్ పై కక్షకట్టి గొడవలకు పాల్పడుతున్నారు. పైగా ఎవరినీ బాడుగలకు రానీయకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అలాగే గంజాయి పొట్లాలు, మద్యం బాటిళ్లు, ఇతర వ్యర్థాలను ఇళ్ల వద్ద పడేసి గుర్తుతెలియని వ్యక్తులతో గొడవ చేయిస్తున్నారు. దీంతో ఇంటి యజమాని భాస్కర్ మహిళల ఆగడాలపై వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హెడ్ కానిస్టేబుల్ గురవయ్య ఇంటి వద్దకు చేరుకుని భాస్కర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇంటి ఫోటోలు తీసి హల్ చల్ చేశాడు. ముఖ్యంగా ఫిర్యాదు చేసిన వారిని తిడుతూ మహిళలకు వత్తాసు పలికాడు. దీంతో బాధితుడు చేసేదిలేక వన్ టౌన్ పోలీసులపై జిల్లా ఎస్పీకి ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఇందులోభాగంగా మహిళలతో ప్రాణహాని ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కాగా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించాలంటూ మాదిన భాస్కర్ ఎస్పీని కోరాడు.

# ఘనంగా వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు !



బుచ్చినాయుడు కండ్రిగ మార్చి 12 ,, : వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసి భారీ కేకును కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు అనంతరం మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి బుధవారం ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు మనీ నాయుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమం పథకాలను అందించిన దార్శనికుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు నేడు అధికారంలో ఉన్న ఫోటోల ప్రభుత్వం సూపర్ సిక్స్ తో ప్రజలను మోసం చేసిందని రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి సర్పంచ్ బూదురు వెంకటమ్మ గోపాల్ రెడ్డి గురునాథం, గురవయ్య దేవదాసు రెడ్డి అజయ్ కుమార్ రెడ్డి కుప్పయ్య రవి రెడ్డి ప్రసాద్ ప్రసాద్ పాల్ వెంకటయ్య కత్తి సురేష తో పాటు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కుటుంబాన్ని మింగిన ఆర్థిక ఇబ్బంది




తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి మార్చి 12 : హైదరాబాద్ లోని హబ్సి గూడలో దారుణం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురిని ఆర్థిక ఇబ్బంది అనే పెనుభూతం పొట్టనబెట్టుకుంది. తమకు పుట్టిన ఇద్దరు పిల్లల్ని చంపి, భార్యాభర్తలిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబం బలవన్మరణానికి ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మొకురాల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, కవిత దంపతులకు ఇద్దరు పిల్లలు. వీరంతా హబ్సిగూడలో నివాసముంటున్నారు. చంద్రశేఖర్ రెడ్డి ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేశారు. అయితే ఆరు నెలలుగా ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కూతురు శ్రిత, కుమారుడు విశ్వాన్ రెడ్డిని చంపి, భార్య కవితతో కలిసి సూసైడ్ చేసుకున్నారు చంద్రశేఖర్ రెడ్డి. కూతురు శ్రితా రెడ్డి 9వ తరగతి, కుమారుడు విశ్వాన్ రెడ్డి ఐదవ తరగతి చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. ముందు ఇద్దరు పిల్లలకు విషమిచ్చి వారు అపస్మారక స్థితిలో ఉండగా గొంతునులిమి చంపి తర్వాత ఉరి వేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు స్వాధీనం చేసుకున్న లేఖలో ఆర్థిక ఇబ్బందులే కారణమని రాశారు చంద్రశేఖర్. గత నెల 21నే వీరు చనిపోవాలని ఓసారి ప్రయత్నించారు. కానీ ఆరోజు తమ ఆలోచనను విరమించుకున్నా మంగళవారం దాన్ని అమలు చేశారు. ముందు పిల్లల్ని చంపి మంచంపై పడుకోబెట్టారు. ఆ తర్వాత దంపతులు ఇద్దరూ చెరో గదిలోకి వెళ్లి ఫ్యానుకు ఉరేసుకున్నారు. వీరి స్వస్థలం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మొకురాల గ్రామమని, లెక్చరర్ వృత్తి నిమిత్తం చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాద్ వచ్చి హబ్సిగూడలో స్థిరపడ్డారని పోలీసులు తెలిపారు. వీరి కుమార్తె శ్రీతారెడ్డి అబిడ్స్ లోని ఫిట్జ్ స్కూల్ లో 9వ తరగతి చదువుతోంది. ఆమె క్లాస్ లో టాపర్‌గా తోటి విద్యార్థులు చెబుతున్నారు. కుమారుడు విశ్వాన్ రెడ్డి కూడా బాగా చదువుతాడని అంటున్నారు. అతడు జాన్సన్ స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్నాడు. విషాద వార్తను తెలుసుకున్న చంద్రశేఖర్ రెడ్డి, కవిత కుటుంబ సభ్యులు పరుగు పరుగున హబ్సిగూడకు చేరుకున్నారు. చనిపోయిన నలుగురిని చూసి తట్టుకోలేక గుండెలవిసేలా రోదించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తాము చనిపోతున్నట్లు సూసైడ్ నోట్ రాశారని ఏసీపీ రాజేందర్ తెలిపారు. ఇంట్లో రెండు లేఖలు దొరికాయని వివరించారు. కాగా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడం హైదరాబాద్ లో కలకలం రేపింది.

# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం ర్యాగట్ల పల్లి గ్రామంలో లబ్ధిదారురులు నాగి వనజ భరత్ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన దానిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించాలని తెలిపారు. అర్హత గల వారిని గ్రామ సభల ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, లబ్ధిదారులకు ఉన్న ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. బిక్నూర్ మండలంలో 145 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్ పాల్ రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీఓ రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన వీణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 : కామారెడ్డి ఆర్డీఓ గా వీణ వారం విధుల్లో చేరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి డివిజన్ పరిధిలో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పనులు జరిగేలా చూడటమే తమ ముందున్న కర్తవ్యం అన్నారు.

# కంటి చూపు సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందించాలి






కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 కంటి చూపు సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి కళ్ల జోళ్లు అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం భిక్నూర్ మండలం జంగంపల్లి మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దృష్టి లోపం కలిగిన విద్యార్థినులకు కళ్ల జోళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రీయ బాల సదన్ కార్యక్రమం క్రింద జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుచున్నదని, దృష్టి లోపం కలిగిన విద్యార్థులకు కళ్ల జోళ్ల ను ఉచితంగా అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్ల స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు అవసరమైన కళ్లద్దాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో 77 మంది విద్యార్థులకు కళ్ళద్దాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ లోని కిచెన్, స్టోర్ రూంలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతూ, ఈ నెల 21 నుండి ప్రారంభం అయ్యే వార్షిక పరీక్షలో మంచి ప్రతిభ కనబరచి, ఉత్తమ మార్కులను పొందాలని, హార్డ్ వర్క్ చేయాలని తెలిపారు. స్కూల్ లో ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆప్తమాలిస్ట్ డాక్టర్ రవీందర్, ఆర్బ ఎస్కె డాక్టర్ మనోజ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి, ప్రిన్సిపాల్ విమలా దేవి, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 12 : ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని.రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఐఇసి విభాగం తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు కళాభారతి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో అంగన్ వాడి వర్కర్ పాత్ర కీలకమని అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ కి హెచ్ఐవి సిఫిలిస్ పరీక్షలు జరిగేటట్టు చూడాలని ముందు హెచ్ఐవి పరీక్ష చేయడం వలన తల్లి నుండి బిడ్డకు రాకుండా నివారించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి చూడాలని అని అన్నారు. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ప్రతి ఒక్కరూ దాని భారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. అలాగే బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా, మహిళా సాధారికత, సుఖ వ్యాధులు మరియు చికిత్స, సఖి సేవలు, మహిళల ఆరోగ్యం, డ్రగ్స్ నివారణ మరియు హెచ్ఐవి సోకిన బాధితులకు ప్రభుత్వ సహాయాలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఐఇసి తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్, డిపిఓ పద్మజ, డిపిఎం భారతి, సఖి సెంటర్, సుధాకర్ ,డిడబ్ల్యూఒ సుపరిండెంట్ భాస్కర రావు, మరియు సిబ్బంది, రాజేంద్ర కుమార్, విక్రమ్, రాణి, లింక్ వర్కర్స్ డిఆర్పి సుధాకర్,300 అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు మరియు సిడిపిఓ లు పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మనుబోలు లో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు,

మనుబోలు, మార్చి 12 మనుబోలు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.15వ వసంతంలోకి అడుగుపెట్టనున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,సవాళ్లను సోపానాలుగా మలచుకొని తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.మనుబోలు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి హర గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి12 : వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్యం, పంచాయతీ, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వేసవి కాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురయిన వాటిని వెంటనే ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, జనరల్ ఆసుపత్రులలో అవసరమైన మందులు, ముఖ్యంగా ఒ.ఆర్.ఎస్. పాకెట్ లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవి కాలంలో చేయకూడనివి, చేయదలచినవి ప్రజలకు వివరించి విధంగా కరపత్రాలను ప్రచురించి పంపిణీ చేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో, ముఖ్యంగా ప్రజల రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలు ఏర్పాటుచేయాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిరంతర నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి సిబ్బందికి ఫైర్ సేఫ్టీ పై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లోనే కాకుండా బాన్సువాడ లో సదరం క్యాంపు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, డి సి హెచ్ ఎస్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, టీ జీ ఎమ్ ఐ డి సి, పొల్యూషన్, మున్సిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాళ్ల రెడ్డి శ్రీనివాస్



ప్రతినిధి పెళ్లకూరు : తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దుల నరేందర్ రెడ్డి ని చవట కండ్రిగ లోమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెళ్లకూరు మండలం జనసేన పార్టీ నాయకుడు తాళ్ల రెడ్డి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులతో మీరు మరింత ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలియజేశారు. మీకు మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పెళ్లకూరు మండల జనసేన పార్టీ నాయకుడు తాళ్ల రెడ్డి శ్రీనివాస్.

## నిరుద్యోగ యువతీ, యువకులకు శుభవార్త

### ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 25 న కల్వకుర్తి లో మెగా జాబ్ మేళా ఉందని, నిరుద్యోగ యువతీ యువకులకు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళ వారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ,పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, ఏదైనా డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎలక్ట్రికల్ ఎనర్జీ సిస్టమ్స్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉత్తీర్ణత కలిగిన నియోజకవర్గ నిరుద్యోగ యువతకు మార్చి 25 న కల్వకుర్తి లో మెగా జాబ్ మేళా ఉందని యువత హాజరుకావాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. వయసు 18 నుంచి 60 ఏళ్లలోపు ఉండాలన్నారు. విద్యార్థుల అర్హత బట్టి జాబ్ సెలక్షన్ ఉంటుందని, చదివిన చదవకున్న ఈ జాబ్ మేళాలో వివిధ రకాల ఉద్యోగాలు ఉంటాయన్నారు . ఈ జాబ్ మేళాలో దాదాపు 52 ప్రముఖ కంపెనీలుపాల్గొననున్నాయని, ప్రస్తుతానికి 40 కంపెనీలు రిజిస్టర్ నమోదు చేసుకున్నాయని అందులో 5 వేల ఉద్యోగాలకు అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్యాడ్లు,పెన్నులు,స్కేల్స్ పంపిణీ



**అగ్నిధారన్యూస్. మందమర్రి మండలం మార్చి 12 :** మంచిర్యాల జిల్లా మందమర్రి జెడ్పి బాయ్స్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకుని,మందమర్రి ఎస్సై రాజశేఖర్ చేతుల మీదుగా..పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు,పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...పిల్లలందరూ 10వ తరగతి పిల్లలందరూ,మంచి మార్కులతో సాధించాలని ఆశిస్తున్నాం. ఎవరు కూడా చెడు మార్గంలో పోకుండా ఉన్నత శిఖరానికి పోవాలని సూచించారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను వారు అభినందనలు తెలియజేశారు. మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో..మా వంతు సహాయం చేయాలనే దృక్పథంతో దాతలను సంప్రదిస్తే వారి సహాయం చేయాలనే హృదయానికి ఇవే మా కృతజ్ఞతలు. ఇంకా దాతలు ఎవరైనా ఇలాంటి సహాయం చేయాలనే ఆలోచన ఉంటే మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సమాచారం ఇస్తే వారి దయార్ద హృదయానికి తగు న్యాయం చేస్తుందని, ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ తెలిపారు. అలాగే ఇంతటి మహా కార్యక్రమానికి సహకరించిన సందెల మహీర కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్,మందమర్రి పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు,మండల అధ్యక్షుడు సకినాల శంకర్, దాడి రాజు,ఎండీ జావిద్ పాషా,రవీందర్,నాగరాజు, చరణ్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 12 వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..పోస్టర్ ఆవిష్కరణ



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 12 :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజక వర్గం మందమర్రి లో మార్చి14 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ చలో పిఠాపురం పోస్టర్ ని ఆవిష్కరించిన, జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్ ఈ నెల మార్చి 14 న, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా..జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈసారి విజయోత్సాహంలో పిఠాపురంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క జనసైనికుడు హాజరుకావాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట మీద నిలబడే వ్యక్తి అని 2024 మార్చి 14న పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 2025 లో గెలిచి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవన్ని జరుపుకుందామని చెప్పి మరీ గెలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల పవన్ కళ్యాణ్,శ్రవణ్ కుమార్,అర్చనపెల్లి చరణ్,రాజు,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మూలాలకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నాం

### సిఎం ప్రజావాణి సక్సెస్ రేటు 66 శాతం

### సిఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** సమస్య మూలాలకు వెళ్లి ఆ సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని, సీఎం ప్రజావాణిలో ఇదే తరహా పద్ధతిని తాము అనుసరిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లో "" సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ు ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ "" అనే అంశంపై జరిగిన సింపోసియంలో చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో సీఎం ప్రజావాణి అధికారులు, సిబ్బంది అంకితభావంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ప్రజావాణి ఇప్పటివరకు 110 వారాలు పూర్తి చేసుకుందని, ఇప్పటివరకు 92,072 దరఖాస్తు వచ్చాయని, అందులో వివిధ సమస్యలపై 53,303 దరఖాస్తులు రాగా అందులో 35,001 దరఖాస్తులను పరిష్కరించినట్లు చిన్నారెడ్డి వివరించారు. దరఖాస్తులు సక్సెస్ రేటు 66% ఉందని ఆయన తెలిపారు. మిగతా 38,769 దరఖాస్తులు వివిధ పథకాల కోసం రావడంతో వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులకు పంపినట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని ప్రజావాణి కి వెళితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజల్లో విశ్వాసం కలుగుతోందని ఇది కదా ప్రజాపాలన అని చిన్నారెడ్డి అన్నారు. దరఖాస్థులలో ఎక్కువ శాతం ఇళ్ల కోసం, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం వస్తున్నాయని, ధరణి లోపాలపై కూడా చాలా దరఖాస్తులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో పకడ్బందీగా సిస్టం ఏర్పాటు చేశామని, శాఖల వారీగా డెస్క్ ఆఫీసర్స్, నోడల్ ఆఫీసర్స్, స్టేట్ నోడల్ ఆఫీసర్, ఆన్లైన్ ద్వారా ఆయా శాఖలకు దరఖాస్థులు పంపించి మానిటరింగ్ చేసే డెస్క్, ట్రాకింగ్ డెస్క్ వ్యవస్థ పనిచేస్తోందని చిన్నారెడ్డి వివరించారు. ధరఖాస్థులు తాము స్వీకరించడమే కాకుండా వాటిపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లేడుతున్నామని చిన్నారెడ్డి తెలిపారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ గారు మాట్లాడుతూ సీఎం ప్రజావాణిని ప్రతిస్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలోనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనున్నట్లు దివ్య పేర్కొన్నారు. హైడ్రా కమీషనర్ వీ. రంగనాథ్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నాలాలను చెరబట్టిన వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తున్నామని, ప్రభుత్వ భూములు, ఆస్తులను కబ్జా చేస్తే సహించేది లేదని రంగనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగా రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.





# పురపాలిక వద్దు.. పంచాయతే ముద్దు..!

### చిట్యాల గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని గ్రామస్తులు డిమాండ్

### ఇదివరకే స్థానిక ఎమ్మెల్యే.మేఘా రెడ్డికి గ్రామస్తుల వినతి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** మా గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీప చిట్యాల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. 'పురపాలిక వద్దు.. పంచాయతే ముద్దు' అంటూ గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ సభలో కోరారు. గత మూడు రోజుల క్రితమే గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే. మేఘా రెడ్డిని కలిసి గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని కోరారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియాలో ఈ సమస్య చర్చనీయంశంగా మారింది. బుధవారం చిట్యాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో గ్రామస్తులు స్పెషల్ అధికారి, ఎంపిడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధి మాటున తమ గ్రా మాన్ని వనపర్తి మున్సిపాలిటీలో కలపొద్దన్నారు. ఆ పూటకాపూట సంపాధించుకొని కాలం వెల్లదీస్తున్నామని, ఇప్పుడు మున్సిపాలిటీలో విలీనం చేస్తే తమ బతుకులు ఆగమవుతాయన్నారు. పన్నులు, నల్లాబిల్లులంటూ తమ నడ్డీ విరిచే ప్రయత్నం చేస్తే సహించేది లేదని మండిపడ్డారు. ఇంటి పర్మీషన్ కావాలన్నా.. ఏ చిన్న పని కోసమైనా పనులన్నీ వదులుకొని మున్సిపాలిటీకి వెళ్లాల్సి వస్తదని, తమ బతుకులు బాగుపడాలంటే చిట్యాల గ్రామపంచాయతీగానే ఉండాలని కోరారు.



# యువకులు బాధ్యతాయుతంగా ఎదగాలి






### ఉమ్మడి జిల్లా స్థాయి యువజన ఉత్సవ్ కార్యక్రమం ప్రారంభం

### రానున్న కాలమంతా యువకులదే

### యువకులు సంస్కారవంతంగా, బాధ్యతాయుతంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** యువకులుబాధ్యతాయుతంగా వెలగాలని రానున్న కాలమంతా యువకులదేనని సంస్కారం వంతంగా బాధ్యతాయుతంగా ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ తెలుపునిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రః మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి "యువ ఉత్సవ్-2025" కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ భవితవ్యం యువత చేతుల్లో ఉందని యువకులు తమకు ఆసక్తి గల రంగాన్ని ఎంచుకొని అందులో గొప్పగా రాణించాలని సూచించారు. ఎక్కడా లేని యువశక్తి మనదేశంలో ఉందని వారు సరైన మార్గం ఎంచుకుంటే ప్రపంచంలో మనకు తిరుగులేదని పేర్కొన్నారు. తల్లిదండ్రు లను,గురువులను,సాటివారిని గౌరవించే తత్వాన్ని అలవర్చు కోవాలని ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే విదంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సైన్స్-మేళాను ఎస్పీ నిశితంగా పరిశీలించారు. చక్కటి ఎగ్జిబిట్స్ ను తయారు చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం యువ ఉత్సవ్‌లో భాగంగా 15-29 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి యువకులకు నిర్వహించిన కవిత్వం,చిత్రలేఖనం, సైన్స్-మేళా , ఉపన్యాసం వంటి వివిధ రకాల పోటీలలో పాల్గొని ప్రతిభా కనబరిచిన వారికి ఎస్పీ ప్రశంసా పత్రాలు మెమోంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రః మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ కోటనాయక్ , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్ , జిల్లా సైన్స్ అధికారి శ్రీనువాస్ , డివైఎస్‌వో సుదీర్ రెడ్డి , రెడ్‌క్రాస్ సొసైటీ రాజేందర్ , తెలుగు అధ్యాపకుడు ఎజ్జు మల్లయ్య, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు అరవింద్, ప్రోగ్రాం కోఆర్డినేటర్నెహ్రూ యువకేంద్రః ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రాజేందర్‌గౌడ్ , అనిల్‌కుమార్ గౌడ్ తదితరులతో పాటు జిల్లాలోని వివిధ పాఠశాలల, కళశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆదిత్య రెడ్డి.

**అగ్ని ధార న్యూస్ పెద్ద మందడి వనపర్తి జిల్లా:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కృష్ణ అన్న కూతురువివాహానికి వనపర్తి నియోజకవర్గం యువ నాయకుడు, ఏఐపీసీ నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై, నూతన దంపతులు లాస్య,వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సి వనపర్తి జిల్లా అధ్యక్షుడు గంగు మాధవరెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్ , పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు అయన వెంట ఉన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీకాంత్ డెంటల్ ఆధ్వర్యంలో ఉచితంగా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా డాక్టర్ శ్రీకాంత్ , డాక్టర్ సుమలత లు మాట్లాడుతూ...మానవ శరీరంలో దంతాలను ఆరోగ్యకరంగా ఉంచుకుంటే లాభాలు, ప్రతిరోజు దంతాలను ఏ విధంగా శుభ్రపరుచుకోవాలి మొదలైన చిట్కాలను బాలబాలికలకు వివరించారు. ప్రతి ఒక్కరూ దంతాల సంరక్షణకు ప్రాధాన్యత వహించాలని సూచించారు. తదనంతరం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులు,మౌత్ వాష్ లు, టూత్ పేస్టులు, బ్రష్ లను అందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ విధమైన ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ, పిల్లల భవిష్యత్తు ఆరోగ్యకరంగా ఉండటానికి కృషి చేస్తున్న శ్రీకాంత్ డెంటల్ బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటు సారాయి రవాణా చేస్తుండగా పట్టుబడిన వ్యక్తులు

### - కేసు నమోదు వాహనం సీజ్
### - ఎక్సైజ్ ఎస్సై సాయి కుమార్



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం గోపాల్ పూర్ అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారీ , రవాణా జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం రోజున ఎక్సైజ్ ఎస్సై సాయి కుమార్ తమ సిబ్బంది తో కలిసి వాహన తనిఖీలు , రూట్ వాచ్ నిర్వహించగా ధర్మారం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు పిడుగు చిన్న ఓదెలు , పిడుగు వినయ్ గోపాల్ పూర్ గ్రామం నుండి ధర్మారం వెళ్ళు మార్గంలో ద్విచక్ర వాహనంపై సుమారు 20 లీటర్ల నాటు సారాయి రవాణా చేస్తుండగా పట్టుకొని ఆ ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. రవాణా కు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు.ఈ తనిఖీలో ఎస్సై తో పాటు సిబ్బంది శ్యామ్ , రాజ్ కుమార్ , రవి పాల్గొన్నారు.

## రైతులు ఉద్యానవన పంటలను సాగు చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



**అగ్నిధారాన్యూస్"( సంగారెడ్డి)" :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ రైతు వేదికలో ఉద్యాన పంటలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ వారు నిర్వహించారు సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలోని వివరాలను రైతులకు తెలియజేశారు పంట మార్పిడి నేపథ్యంలో వివిధ రకాల పండ్ల తోటలను, కూరగాయల పంటలను రైతులు సాగు చేయాలని ఉద్యాన శాఖ వారు కోరారు వేసవి కాలంలో కూరగాయల పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు ఏరువాక కేంద్రం శ్రీ కే రాహుల్ విశ్వకర్మ శాస్త్రవేత్త ఉద్యాన పంటల పై వచ్చే చీడపీడల గురించి రైతులకు వివరించారు సమీకృత ఉద్యాన మిషన్ పథకం ద్వారా రైతులకు వివిధ పనుల తోటలకు వచ్చే రాయితీ వివరాలను, ప్లాస్టిక్ మల్చింగ్, కూరగాయల పెంపకం పైన పూర్తి సమాచారాన్ని రైతులకు శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఉద్యాన పంటలు పండిస్తూ రైతులు లాభాలు పొందుతున్నారని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , ఏడిఏ సత్యనారాయణ , ఉద్యాన శాఖ అధికారి మౌనిక రెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, కెవికె బసంతపూర్ శాస్త్రవేత్తలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై వివిధ ఉద్యాన పంటల విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఏ డి ఏ సత్యనారాయణ ఉద్యాన శాఖ అధికారులు, మౌనిక రెడ్డి మండల వ్యవసాయ అధికారిని సారిక ఏఈఓ లు రైతులు ఈ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## గ్రూప్ 2లో 143 ర్యాంక్ సాధించిన మహేష్ గౌడ్

### - ఎప్పటికైనా సివిల్స్ లో సాధించడమే లక్ష్యం
### - గంట మహేష్ గౌడ్



**అగ్నిధార న్యూస్ మంథని :** ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంట రాజా గౌడ్ కుమారుడు గంట మహేష్ గౌడ్ గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా 143 ర్యాంక్ సాధించాడు. కాగా ఇంతకీ ముందు కూడా గ్రూప్ 4 ఫలితాలలో విజయం సాధించి ప్రస్తుతం పెద్దపల్లి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. పట్టుదలతో సివిల్స్ ప్రిపేర్ అయిన మహేష్ గౌడ్ మొదటి దఫా లో సివిల్స్ రాకపోవడంతో గ్రూపులో విజయం సాధించారు. జేఎన్టీయూ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన మహేష్ గౌడ్ ఇంటర్మీడియట్ విద్యను మంథనిలో నుంచి చైతన్య జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ లో జిల్లాలో ప్రథమ స్థానం సంపాదించారు. ఎప్పటికైనా సివిల్స్ సంపాదించాలని లక్ష్యంతో ప్రిపేర్ అవుతున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు.మహేష్ గౌడ్ కు డిప్యూటీ తాసిల్దార్ కానీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం లభించే అవకాశం ఉంది.

## జర్నలిస్టుల గర్జన సభకు తరలి రండి...



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 12 :** జర్నలిస్టుల గర్జన సభకు తరలి రండి,మంచిర్యాల జిల్లా ప్రాంగణంలో.. బుధవారం సాయంకాలం ఈనెల 19 తారీకు న, మంచిర్యాల జిల్లాలో నిర్వహించే డీ జే ఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను డి జె ఎఫ్ మంచిర్యాల జిల్లా, అధ్యక్షులు మోకనపల్లి బద్రి ఆధ్వర్యంలో..ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్,రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బత్తుల సతీష్ ,అదేవిధంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి కుమారస్వామి,డీజే ఎఫ్ సభ్యులు శ్రీకాంత్,పోశం, రవి,రాధిక తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... మన మంచిర్యాల జిల్లాలో నిర్వహించుకునే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి డిజేఎఫ్ కుటుంబ సభ్యులంతా మన జిల్లా నుండి వందలాదిగా తరలివచ్చి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కార్మికుల కోసం గళం విప్పిన పెద్దపల్లి ఎంపీ




**అగ్నిధార న్యూస్,మందమర్రి మండలం మార్చి 12 :** సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. 35 ఏళ్ల క్రితం కాకా వెంకటస్వామి ప్రవేశపెట్టిన పింఛన్ స్కీమ్ కింద ప్రస్తుతం కార్మికులు కేవలం1,500 రూ. మాత్రమే పొందుతున్నారని , ఇది పూర్తిగా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. జీవితాంతం దేశానికి వెలుతురు అందించిన కార్మికులు, రిటైర్మెంట్ తర్వాత తగిన గౌరవంతో జీవించాలంటే, వారి పింఛన్ తక్షణమే రూ.10,000 కు పెంచాలని కేంద్రాన్ని కోరారు. పింఛన్ పెంపుతో కార్మికులు గౌరవంగా, ఆర్థిక భద్రతతో జీవించగలరని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, వారి త్యాగానికి సరైన గౌరవం ఇవ్వాల్సిన సమయం వచ్చిందని ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత.

### ఒకరు అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు



**అగ్నిధారన్యూస్ రామగుండంకమిషనరేట్గోదావరిఖని :**రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద, మంథని నుండి గోదావరిఖని మీదుగా మహారాష్ట్ర కి వెళ్తున్న డీసీఎం వ్యాన్ (%టూ-02-ఖూ% 1517) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి దేశెట్టి మారుతి ని అదుపులోకి తీసుకుని, డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న సుమారు 79.50 క్వింటాళ్ల బియ్యం విలువ 3,08,100/- రూ" స్వాధీనం చేసుకోవడం జరిగింది. రాచర్ల రమేష్, ఓదెల మహేందర్ పరారీలో ఉన్నారు స్వాదినపరుచుకున్న 79.50 పిడిఎస్ రైస్, డీసీఎం వ్యాన్, నిందితున్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది.

## పాల బిల్లులు సకాలంలో అందేలా కృషి చేయాలి

### విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** రైతులకు పెండింగ్లో ఉన్న పాల బిల్లులు సకాలంలో అందేలా కృషి చేయాలని విజయ డైరీ చైర్మన్ తో తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు. మనకోసం కిషోర్,చర్చించడం జరిగింది.పెండింగ్ ఉన్న బిల్లులు ఈ నెలాఖరి వరకు క్లియర్ చేస్తామని చెప్పారు. ఆ తర్వాతనే రాష్ట్రంలోని అన్ని ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేసి ధర విషయం చర్చిస్తామని చైర్మన్ తెలియజేశారు.దానికి కట్టుబడి ఉండాలని తెలియజేస్తూ మార్కెటింగ్ లో పాల రైతులను భాగస్వామ్యం చేయాలని.పాల రైతుల సమావేశాలు డివిజన్ వారీగా ఏర్పాటు చేసి వారికి విజయ డైరీ ప్రొడక్ట్స్ నిఅందుబాటులో ఉంచి, ప్రచారం చేయడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి కోరారు..ఉపాధ్యాయ సంఘాల సహకారంతో విజయ డైరీ ఉత్పత్తులని ప్రచారంలో పెట్టాలని, దానికి ఒక సదస్సు నిర్వహించాలని కోరడం జరిగింది. విద్యార్థులకు ప్రేయర్ లో కూల్ డ్రింక్స్ వద్దని విజయ డైరీ బట్టర్ మిల్క్ బాజా మిల్క్ ముద్దని విజయ డైరీ సిబ్బంది ద్వారా ప్రచారం నిర్వహించాలని కోరడం జరిగింది.ప్రతినెల మార్కెటింగ్ ఏజెంట్ల పనితీరుపై సమీక్ష ఉండాలని కోరడం జరిగింది.మార్కెటింగ్ చేయని ప్రాంతాలలో కొత్త ఏజెంట్లకు అవకాశం ఇచ్చి సేల్స్ పెంచాలని కోరడం జరిగింది. నిరుద్యోగ యువకులకు విజయ డైరీ పార్లర్లు ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచి ప్రతి ఏరియాలోను కొత్త స్టాల్స్ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. షుగర్ లెస్ బాధ మిల్క్ ని ఉత్పత్తి చేసి లాభాలు గడించాలని కోరడం జరిగింది. పై విషయాలన్నీ చైర్మన్ తో పాటు మార్కెటింగ్ అధికారులు ,జిఎం నోట్ చేసుకొని సాధ్యమైనంత త్వరలో వీటిపై చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,రైతులు వెంకట్ రెడ్డి, ఖాజా పాషా,శివ కుమార్,రఘుమ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెలండ మండల కేంద్రంలో లోని గత వారం రోజుల క్రితం జంగిలి ఈదమయ్య. ఈదులపల్లి సాయమ్మ. అనారోగ్యం తో మరణించడం జరిగింది.విషయం స్త నిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూపాయలు 10.000. రూపాయలు అందజేశారు. ఈదమయ్య కుటుంబానికి అందజేశారు అదేవిధంగా ఈదులపల్లి సాయమ్మ కుటుంబానికి 5000., 15,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ,ఆధర్య పడద్దని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు .బి ఆర్ ఎస్ పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా మదు సుధన్ రెడ్డి,మాజీ సర్పంచ్. ఎల్ ఎన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్. ఈదులపల్లి జగన్. జోగు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి రామగుండం పోలీస్ కమీషనర్ఆకస్మిక తనిఖీ లు



**అగ్నిధారన్యూస్ రామగుండం కమిషనరేట్ గోదావరిఖని :**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అర్ధరాత్రిసమయంలో రామగుండం రైల్వే స్టేషన్, గోదావరి ఖని బస్ స్టాండ్, రామగుండం పోలీస్ స్టేషన్, పలుప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. రామగుండం పోలీస్ కమీషనర్ గా బాధ్యత లు స్వీకరించినఅంబర్ కిషోర్ ఝా డిఐజి ఆకస్మికంగా అర్ధరాత్రి వేళగోదావరిఖని, రామగుండం ప్రాంతంలో పరిస్థితి ఎలా ఉంటుంది, పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లలో ప్రయాణికులతో మాట్లాడడం జరిగింది. అనంతరం రామగుండం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :**వెల్దండ మండల కేంద్రంలో బిట్టి ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు వారం రోజుల క్రితం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5,000రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వెల్దండ గ్రామ మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్. మాజీ ఉపసర్పంచ్ జంగిల్ నిరంజన్. కుడుముల శ్రీనివాస్ రెడ్డి. సతీష్ కుమార్. బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్. గణేష్. జంగిలి ప్రసాద్. జంగిలి ప్రవీణ్. సుమన్ కే వెంకటయ్య మల్లేష్ జంగిలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా



## మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి


**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** చార కొండ మండలం శేరిఅప్పారెడ్డి పల్లి గ్రామ పరిధిలోని పడమటి తాండకు చెందిన కొర్ర రాజు (34) మంగళవారం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఓదార్చారుఈ సందర్భంగా రాజు భౌతిక దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం రాజు కుమార్తె,కుమారుడిని ఓదార్చి తన వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆయన వెంట వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్,పాండు నాయక్,కుమార్ సింగ్,గోపీ,రాములు,గోపాల్, లక్ష్మణ్,సురేష్,దేవేందర్,రవి, భాస్కర్, మణిపాల్,రమేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ అవగాహన సదస్సు



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ జిల్లా అధికారి %దీ% ప్రవీణ్ కుమార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సుల్తానాబాద్ లో దస్తావేజు లేఖరులు , ప్రజలకు ఎల్ఆర్ఎస్ గురించి బుధవారం అవగాహన కల్పించడం జరిగింది ఇందులో సబ్ రిజిస్టర్ సుల్తానాబాద్ బి ఓం ప్రకాష్ కార్యాలయ సిబ్బంది దస్తావేజు లేఖరులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మందమర్రి యువకుడుగ్రూప్ 2 లో..వినయ్ కుమార్ స్టేట్ ర్యాంక్



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 12,:** గ్రూప్ 2 లో వినయ్ కుమార్ స్టేట్ రాక్ 119 జూన్ వైస్ ర్యాంక్ 117 సాధించిన, ఇన్ఫోసి మెంట్ ఆఫీసర్ అకౌంటెంట్ ఆఫీసర్ ఈ పీ ఎఫ్ ఓ మినిస్టర్ అన్ ఆఫ్ లవ్వు అండ్ ఎంప్లాయిమెంట్ ర్యాంక్ విజయం సాధించాడు. తండ్రి మందమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నటు వంటి హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, పుత్రుడు కి గ్రూప్ 2 లో ఇన్ఫోర్స్మెంట్ట్ ఆఫీసర్ అకౌంటెంట్ ఆఫీసర్ ఆఫ్ ర్యాంక్ రావడం, చాలా గర్వంగా ఉందని సంతోషిస్తున్నాము.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన





## మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పటిష్ట కార్యాచరణ

## లిఅదనపు తరగతి గదిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## లిఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మార్చి 31 లోపు పూర్తి స్థాయిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లయితే 25% రీబెట్ లభిస్తుందని అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలించి నిర్వహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు, క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి



## – డీఅర్డీఏ పీ డీ కాళిందిని

**అగ్నిధార న్యూస్ మంథని :** నేటి కాలంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని డీ అర్ డీ ఏ పి డి కాళిందినీ అన్నారు. మంథని లో బుధవారం వెలుగు రేఖా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక రోజూ ఉండటం అదీ ఇలా అందరితో కలసి జరుపుకోవడం అనందకరం అన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. వారిని సద్వినియోగ పరుచుకొని కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందేలా చేసుకోవాలనీ సూచించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో డప్పు నేర్చుకున్న మహిళలు చేపట్టిన డప్పు ప్రదర్శనను తిలకించారు. మహిళలు పురుషులకు దీటుగా ఇలాంటి పనులు చేయండం ఎంతో అభినందనీయం అన్నారు. పలు రంగాలకు చెందిన మహిళలలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీ డీ ఏం జయప్రకాష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంజనీ, ఏపీఏం పద్మ , సంస్థ సీఈఓ రజిత, న్యాయవాదులు షబానా , శ్రీలక్ష్మి, ఉపాధ్యాయురాలు బొజ్జ స్వాతి, ఏ ఎన్ ఏం కవిత, మహిళా కానిస్టేబుళ్లు స్రవంతి, సంధ్య పాల్గోన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్పిఓ



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని మంథని డిఎల్పిఓ సతీష్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రతి గ్రామము విజిబుల్ క్లీనింగ్ ఉండాలని,కాంపోస్టు షెడ్డు వాడుకలోనికి తీసుకురావాలని ఆదేశించారు. త్రాగు నీటి సమస్యలు ఎక్కడ కూడా రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# లోడి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మానం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ముస్కుల రత్తమ్మ,రంగారెడ్డి ల కుమారుడు ముస్కుల వెంకట్ రెడ్డి,భార్య పుల్లమ్మ పుణ్య దంపతులు చేసిన రాజకీయ,సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా వారిని అభినందించారు.వ్యవసాయాన్ని విభిన్నంగా,వినూత్నమైన నూతన పోకడలను అవలంబించి ఆ రంగంలో రాణించి వారి పిల్లలను ఉన్నతమైన స్థితిలో తీర్చిదిద్ది సమాజంలో వారి కుటుంబం ప్రత్యేక గుర్తింపు పొందినారు. అదేవిధంగా వారిని నమ్ముకున్న ప్రజల,శ్రేయోభిలాషుల కష్టాల్లో పాలు పంచుకుంటూ వారి అభివృద్ధిలో భాగమై ప్రజల పట్ల విధేయులై అనేక సేవా రోజువారి ఇంట్లో నిత్యా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందినారని మదర్ థెరిస్సా మహిళా బ్యాంకు పొదుపు సంస్థ కోఆర్డినేటర్ మేకల మల్లేశం,బ్యాంకు అధ్యక్షులు మాదేశి పద్మ,ప్రధాన కార్యదర్శి నామని సుగుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర,శంకర్ లోడి కార్యవర్గ సభ్యులు వేల్పుల సరోజన పుల్లె లక్ష్మి,ఎరుకల శోభా,గడిపెల్లి శ్యామల ఇంకా తదితరులు వారి సేవలను కొనియాడారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



## – అక్రమంగా నిల్వ ఉంచిన 54.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం

## – వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్సై రమేష్

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలోని సిద్ధపల్లి గ్రామంలో అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని నిల్వ చేసిన వ్యక్తి పై బుధవారం రోజున మంథని ఎస్సై కేసు నమోదు చేశారు.అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని నిల్వ చేశారని అందిన సమాచారం మేరకు మంథని పోలీస్ , సివిల్ సప్లయర్ ఇన్స్పెక్టర్ అర్ అండ్ అర్ ప్యాకేజీ కింద సింగరేణి వారు స్వాధీనం చేసుకున్న సిద్ధపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో తనిఖీ చేయగ అందులో 106 ప్లాస్టిక్ సంచులలో 54.40 క్వింటాల పిడిఎస్ బియ్యం కనిపించాయి . బియ్యం అక్రమంగా నిల్వచేసినది ఎవరు అని తెలుసుకోనగ అదే గ్రామానికి చెందిన ఎం.డి రియాజ్ తండ్రి పేరు సయ్యద్ 38 సంవత్సరాలు అని తెలియగానే అతనిని విచారించగా తను రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడంతో అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు.